ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ - తేది 01.03.2019 నుండి 22.03.2019 (22 రోజులు) గల కాలము తప్పనిసరి నిరీక్షణగా పరిగణించడమైనది - ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (అ. గో. - ఎఫ్) శాఖ

జి.ఓ. ఆర్ టి సంఖ్య:923 తేదీ: 26.04.2019.

క్రింది వాటిని **పరిశీలించండి:-**

1. జి.ఓ.ఆర్ టి సంఖ్య:443, సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ, తేదీ:28.02.2019.
2. ఓ.ఓ.ఆర్ టి సంఖ్య:491, సాధారణ పరిపాలన (ఎస్టాబ్లిష్మెంట్ -I) శాఖ, తేదీ:01.03.2019.
3. జి.ఓ.ఆర్ టి సంఖ్య:482, సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ, తేదీ:06.03.2019
4. జి.ఓ.ఆర్ టి సంఖ్య:538, సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ, తేదీ:10.03.2019.
5. జి.ఓ.ఆర్ టి సంఖ్య:676, సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ, తేదీ:22.03.2019.
6. ఓ.ఓ.ఆర్ టి సంఖ్య:32, సాంఘిక సంక్షేమ (ఓ.పి) శాఖ, తేదీ: 09.04.2019.
7. శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ గారి దరఖాస్తు తేది 15.04.2019.

-0-

ఉత్తర్వులు:

శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ గారు పై ఒకటవ నిర్దేశం లో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ అయిన దరిమిలా 2 వ నిర్దేశం లో తేదీ: 01.03.2019 ఉదయమున సాదారణ పరిపాలన శాఖలో విధుల నుండి విడుదలైనారు.

2. శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, గారిని వివిధ శాఖల వారు తమ శాఖలలో విధులలో చేర్చుకొననందున, పై 1, 3 మరియు 4 వ నిర్దేశములలో బదిలీ ఉతర్వులను రద్దు చేయుచూ చివరగా వారిని సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖకు పై 5 వ నిర్దేశంలో బదిలీ చేయడమైనది.

3. తదనుగుణంగా పై 6 వ నిర్దేశంలో సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ వారు ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి గారిని తమ శాఖలో తేదీ:22.03.2019 సాయంత్రము విధులలో చేర్చుకొనినారు.

4. శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ గారు తాను సాదారణ పరిపాలన శాఖలో విధుల నుండి విడుదలైన తేది నుండి సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖలో విధులలో చేరిన తేది వరకు గల మధ్య కాలము అనగా 01.03.2019 నుండి 22.03.2019 (22 రోజులు) గల కాలము తప్పనిసరి నిరీక్షణగా పరిగణించ వలసినది గా కోరుచూ పై 7 వ నిర్దేశంలో దరఖాస్తు సమర్పించినారు.

(త్రిప్పి చూడండి)

5. ప్రభుత్వం సదరు విషయమును క్షుణ్ణంగా పరిశీలించిన మీదట శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ గారు విధులలో లేని 01.03.2019 నుండి 22.03.2019 (22 రోజులు) గల కాలమును ఎఫ్.ఆర్. 9(6)(b) ప్రకారము తప్పనిసరి నిరీక్షణగా పరిగణించుచూ ఇందుమూలంగా ఉతర్వులు జారీ చేయడమైనది.

6. పై ఉత్తర్వులకు అనుగుణంగా సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ తగు చర్యలు తీసుకొనగలరు.

7. ఈ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ వారి సమ్మతి అవసరము లేదు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

శ్రీ ఆర్. మోహన్ జయరాం నాయక్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ.
సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ వారికి
ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, సచివాలయము శాఖ, వెలగపూడి వారికి.
ఎస్.ఎఫ్./ ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (అ.గో.).